ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

● వనపర్తిక లెక్టర్‌తే జస్‌నందలాల్ పవార్



స్థానిక ఎమ్మెల్సీ ఉప ఎన్నికలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నకలె క్టర్

వనపర్తి, ఫిబ్రవరి 27 : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రకటనతో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కిందకు వచ్చిందని కలెక్టర్ తేజస్‌నంద లాల్ పవార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వీసీ ద్వారా ఎస్పీ, జిల్లా పోలీసుఅ ధికారులు,జి ల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికల కమిషన్ ద్వారా మహ బూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ ఎన్నికల కమిషన్ ప్రక టన జారీ చేసిందని, ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియ మావళి తక్షణం అమల్లోకి వచ్చింద న్నారు. ఎన్నికల కోడ్‌ను సమర్థంగా అమలు చేయాలని, ఎన్నికల కమిషన్ విడుదల చేసిన మార్గదర్శకాలను చదివి వాటిని తప్పకుండా అమలు చేయాల న్నారు. కోడ్ అమల్లోకి వచ్చిన తొలి 24గంటల్లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం లోపల, బయట ఎలాంటి రాజకీయ సంబంధిత పోస్టర్లు, చిత్రాలు, ఫ్లెక్సీలు, క్యాలెండర్లు లేకుండా అధికారులు చర్య లు తీసుకోవాలని ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ విషయంలో నోడల్ అధి కారిగా ఆర్డీవో బాధ్యత వహించాల న్నారు. కోడ్ అమల్లో ఉన్నప్పుడు స్థానిక సంస్థలకు సంబంధించి ఏమైనా సమావే శాలు నిర్వహించాలనుకుంటే తప్పనిస రిగా జిల్లా ఎన్నికల అధికారి నుంచి రాత పూర్వకంగా అనుమతి తీసుకోవాల న్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ వాహనాలను వ్యక్తిగత రాజకీయ సంబం ధిత పనులకు వినియోగించకుండా జాగ త్రలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల క్యాంపెయిన్, రాజకీయ సమావేశాలను ఎస్ఎస్ టీ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా వీడియో తీయించాలని సూచిం చారు. ఎన్నికల కోడ్‌ను ఎవరైనా ఉల్లం ఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వెబ్ ఎక్స్ సమావేశంలో ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి, పోలీసు అధికారులు, అన్ని జిల్లా, మండల స్థాయి అధికారులు తది తరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

జోగుళాంబఆ లయంలో ఎస్పీ కుటుంబ సభ్యులు

● జోగుళాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 27 : పోలీ స్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి సమస్యలపై తక్ష ణమే స్పందించాలని ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. గద్వాల రూరల్ పోలీస్‌స్టేష న్‌ను మంగళవారం ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, పోలీస్ అధికారులు, సిబ్బంది హాజరు పట్టికతోపాటు ఆయా కేసుల రికార్డులను తనిఖీ చేశారు. పాత నేరస్తులు, పాత కేసు లకు సంబంధించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాత్రి వేళల్లో నిఘా పెంచాలని, ప్రతి గ్రామం లో సీసీ కెమెరాల ఏర్పాటు, పాత నేర స్తులు, దొంగలపై నిఘా ఉంచాలని అదే శించారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనా రాయణ, సీఐ టాటా బాబు, ఎస్సై పర్య తాలు, ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్సైలు తదితరులు ఉన్నారు.

ఆలయాలను దర్శించుకున్న ఎస్పీ

అలంపూర్, ఫిబ్రవరి 27: జోగు ళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయా లను ఎస్పీ రితిరాజ్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. అంత కుముందు వారికి ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలి కారు. ఉభయ ఆలయాల్లో మహా మంగ ళహారతి, పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. వారివెంట ఈవో పురేందర్‌కు మార్, పాలక మండలి కమిటీ చైర్మన్, ఎస్సై నాగరాజు తదితరులు ఉన్నారు.

ప్రతిఒక్కరూ పొదుపు అలవర్చుకోవాలి

ర్యాలీ ప్రారంభిస్తున్నడీ ఆర్‌డీవో

● డీఆర్‌డీవో నర్సింగరావు

గద్వాల, ఫిబ్రవరి 27 : పొదుపు చేయ డాన్ని ప్రతిఒక్కరూ అలవాటు చేసుకోవా లని జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి నర్సింగరావు పేర్కొన్నారు. జిల్లాకేం ద్రంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చేపట్టిన 2కే రన్ కార్యక్రమాన్ని కృష్ణవేణి చౌక్‌వద్ద జెండా ఊపి ప్రారంభించారు. రన్ కృష్ణవేణి చౌక్ నుంచి రాజీవ్‌మార్గ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇం డియా ఆధ్వర్యంలో మార్చి 2వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటి స్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్ర మంలో ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, అధికా రులు రమేశ్‌బాబు, వెంకటేశ్వర్లు, ఆనం ద్ వివిధశాఖల అధికారులతోపాటు బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నేను అనగా మక్తల్ రాజారెడ్డి తండ్రి మక్తల్ నడిపి అనంత్ రెడ్డి, వయస్సు 35 సం॥లు, వృత్తి: వ్యాపారము, మరికల్ గ్రామము & మండలం, నారాయణపేట జిల్లా, తేది:20-02-2024 రోజున ఇంటి నుండి బైక్ మీద మరికల్ చౌరస్తాకు వెళ్ళే దారిలో నా ప్రాపర్టీ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 2872/2011 (సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము నారాయణపేట జిల్లా పరిధి లోనిది) పడిపోయినది. దయచేసి ఎవరికైన దొరికినచో ఈ క్రింది నంబరును సంప్రదించగలరు.
Cell: 9440525908

CHANGE OF NAME

I, **MD KAHLEELULLAH** S/o **MD ZAFARULLAH,** M.Sc., M.Ed. School Assistant (Physical Science) ID No.1750827 shall henceforth be known as **MOHAMMAD KHALEELULLAH** S/o **MD ZAFARULLAH** for the purpose of correction of wrong entries occurred in school records due to parental mistakes.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న కైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PASSPORT MISSING

I, **SHASHANK JOSHI** S/o **BADRINATH JOSHI,** aged 22 years has been issued passport by concern outhority beaing number **V4067928** and that the original passport has been lost while I have searched all around and inspite of all my efforts I could not trace it . If any one having received please contact below Number.
Cell: 7013124915

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.

NT-319447-All

To Book your Classified
4 lines Advt
Rs. **200/-**
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఇంటర్ పరీక్షలకు సిద్ధం

- నేటి నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు
- జోగుళాంబ గద్వాల జిల్లాలో హాజరుకానున్న 8,567మంది విద్యార్థులు
- 14 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

గద్వాల జిల్లాకేంద్రంలోని జూనియర్ కళాశాలలోనె ంబరింగ్‌నుప రిశీలిస్తున్న నోడల్‌అధి కారి హృదయరాజు

గద్వాల టౌన్,ఫిబ్రవరి 27 : జిల్లా పరిధిలో ఇంటర్మీడి యట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు మొత్తం 14 ఉన్నాయి. ఆయా కళాశాలలకు చెందిన 8,567మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇంటర్ ఫస్టియర్‌లో జనరల్ 3,257 మంది విద్యార్థులు, సెకండియర్‌లో 3,424 మంది విద్యా ర్థులు హాజరుకానున్నారు. అలాగే ఒకేషనల్ కోర్సులో ఫస్టి యర్‌లో 739మంది, సెకండియర్‌లో 676మంది విద్యా ర్థులు, ప్రైవేట్ విద్యార్థులు 477మంది పరీక్షలు రాయను న్నారు. ఇందుకు గానూ 200మంది ఇన్విజిలేటర్లు, 14మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 14మంది డిపార్ట్‌ మెంట్ అధికారులను నియమించారు. అలాగే ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వ హణకు గానూ జిల్లాలో మొత్తం 14కేంద్రాలను ఏర్పాటు చేశారు.

నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

నిర్ణీత సమయంలోగా విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరు కోవాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతించమని ఇంటర్ నోడల్ అధికారి హృదయరాజు సూచించారు. జిల్లా కేంద్రం లోని పరీక్ష కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించి నెంబరింగ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. సీసీ నిఘాలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వనపర్తి జిల్లావ్యాప్తంగా 25 కేంద్రాలు

- హాజరుకానున్న 12,457 మంది విద్యార్థులు
- ఇంటర్ విద్యాధికారి మద్దిలేటి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 27 : ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. జిల్లావ్యా ప్తంగా 25 కేంద్రాలలో మొత్తం 12,457 మంది పరీక్షలు రాయనున్నారు. ఫస్టియర్ జనరల్ విభాగంలో 5,453, ఒకేషనల్‌లో 1,123 మొత్తం 6,676, సెకండియర్ జన రల్ విభాగంలో 4,882, ఒకేషనల్ విభాగంలో 999 మొత్తం 5,881మంది విద్యార్థులు పరీక్షలు రాయను న్నట్లు డీఐఈవో మద్దిలేటి తెలిపారు. ఈ పరీక్షల నిర్వ హణకు 25మంది చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌ మెంటల్ అధికారులు, 5మంది కస్టోడియన్స్, అదనపు సూపరింటెండెంట్లు 13, ఫ్లయింగ్ స్క్వాడ్ 1, సిట్టింగ్ స్క్వాడ్స్ ఇద్దరిని ఏర్పాటు చేశామని చెప్పారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి గంట ముందు(8గంటలకే) చేరుకోవా లని, 9గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోని అనుమతించమని తెలిపారు. వనపర్తిలో 13 కేంద్రాలు, కొత్తకోటలో 3, ఆత్మకూర్‌లో 2, పాన్‌గల్, పెద్ద మందడి, ఖిల్లాఘణపురం, పెబ్బేరు, వీపనగండ్ల, శ్రీరంగా పురం, గోపాల్‌పేటలో ఒక్కో కేంద్రం ఏర్పాటు చేశామని చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో పోలీస్ బందోబస్త్, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచి పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తారని తెలిపారు. మంగళ వారం ఆయన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

'పీఎం విశ్వకర్మ యోజన'ను సద్వినియోగం చేసుకోవాలి

● అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

గద్వాల, ఫిబ్రవరి 27 : చేతివృత్తులపై ఆధారపడి జీవి స్తున్న వారు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను సద్విని యోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లాకేంద్రంలోని అక్షయగ్రాండ్ హోటల్‌లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వ ర్యంలో మంగళవారం జరిగిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. 18 కేటగిరీలో పనిచేస్తున్న చేతి వృత్తులపై ఆధారపడి జీవించే వారికి ఈ పథకంలో ఆర్థిక సాయం అందిస్తారన్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్య మెరుగుదల కోసం ఐదురోజులపాటు నైపుణ్య అడ్వాన్స్ శిక్షణ అందిస్తారని చెప్పారు. శిక్షణ కాలంలో రోజుకు రూ.500 స్టైఫండ్ చెల్లిస్తారన్నారు. విజవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డు జారీ చేస్తారన్నారు. లబ్ధిదారులకు ఐదుశాతం వడ్డీతో రూ.3లక్షల వరకు రుణసాయం అందించను న్నట్లు చెప్పారు. లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్‌తో లింక్‌తో మొబైల్ నెంబర్ జత చేసి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. అర్హులైన వారు తయారు చేసిన వస్తువులకు మార్కెట్ వసతి లభించేలా ఎంఎస్ ఎంఈ కృషి చేస్తుందన్నారు. సదస్సులో పరిశ్రమల శాఖ అధికారి యాదగిరి, సూక్ష్మపరిశ్రమల అధికారి శ్రీధర్, అధికారులు శంకర్‌సింగ్, నర్సింగరావు, వెంకట్‌రెడ్డి, అయ్య పురెడ్డి, శేఖర్, చేతివృత్తిదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్ వెంకటేశ్వర్లు

యోగా, ధ్యానంతో ఆరోగ్యం

● వనపర్తి డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

పెబ్బేరు, ఫిబ్రవరి 27: యోగా, ధ్యానంతో ప్రజలు ఆరో గ్యంగా జీవిస్తారని డీఎంహెచ్‌వో జయచంద్ర మోహన్ అన్నారు. మంగళవారం పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో నిర్వహించిన మానవతా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. సంస్థ వ్యవస్థాపకుడు అల్లూరి శ్రీనివాస చౌదరి మాట్లాడుతూ 32 ఏండ్లుగా విశ్వ మానవతా సంస్థ హోమియోపతి వైద్యంతో పాటు యోగా, ధ్యానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నదని చెప్పారు. ఈ సందర్భంగా వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు అందజేసి, యోగా విధానాలను వివరించే చిత్ర పటాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైద్యులు జ్యోత్స్న, సహదేవ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తకోట, ఫిబ్రవరి 27 : మండలంలోని అమడబాకుల గ్రామానికి చెందిన సావిత్రమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న జెడ్పీవైస్ చైర్మన్ వామ న్‌గౌడ్ మంగళవారం ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ గ్రామ బీఆర్ఎస్ నేత ఆకుల రాము లుయాదవ్ రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట మాజీ సర్పంచ్ బుచ్చన్న, సు రేంద్రాచారి, తిరుప తయ్య, పరశురాములు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన

కొత్తకోట, ఫిబ్రవరి 27 : ఆన్‌లైన్‌లో మోసాలపై ప్రయా ణికులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై సాగర్ సూచిం చారు. మంగళవారం సాయం త్రం బస్టాండ్‌లో ప్రయాణి కులకు పలు సూచనలు చేశారు. అపరిచిత వ్యక్తులకు ఏటీఎం పిన్ నెంబర్, ఓటీపీ చెప్పకూడదన్నారు. బస్సులో ప్రయాణించేటప్పుడు గుర్తుతెలియని వ్యక్తులు చాకెట్లు, బిస్కెట్లు ఇస్తే తీసుకోవద్దని అందులో మత్తు పదార్థాలు కలిపే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీలు వెంకట్రామిరెడ్డి, జగన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను మోసగిస్తే కఠిన చర్యలు

అమరచింత, ఫిబ్రవరి 27: ఎరువుల దుకాణం యాజ మానులు కమీషన్లకు కక్కుర్తి పడి నకిలీ మందులను రైతు లకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవ సాయశాఖఅధికారి చంద్రశేఖర్ హెచ్చరించారు. మంగళ వారం ఆయన ఏవో వినయ్‌కుమార్, సహాయ అధికారి మల్లేశ్‌తో కలిసి ఈర్లదిన్నె, అమరచింత, మస్తీపూర్ తదితర గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. కార్య క్రమంలో పలువురు ఏఈవోలు ఉన్నారు.

కూలీల సమస్యలు పరిష్కరించాలి

మదనాపురం, ఫిబ్రవరి 27 : ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాములు అన్నారు. మంగళవారం మండ లంలోని దుప్పల్లి గ్రామం నుంచి ఎంపీడీవో కార్యాలయా నికి ఉపాధి కూలీలతో కలిసి 8కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఎంపీడీవో చెన్నమ్మకు వినతిపత్రం అందజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ప్రతి జాబ్‌కార్డుకు 100-200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రసాద్, వెంకట్రాములు, అజయ్, పగిడె న్న, వనజ, నిర్మల, జానమ్మ, గోవిందమ్మ పాల్గొన్నారు.

సహకార వ్యవస్థకు స్ఫూర్తి 'అయిజ'

● డీసీవో ప్రసాదరావు

అయిజ, ఫిబ్రవరి 27: సహకార వ్యవస్థకు స్ఫూర్తిగా అయిజ సింగిల్ విండో నిలుస్తుందని డీసీవో ప్రసాదరావు అన్నారు. పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయం ఆవర ణలో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్‌ను డీసీవో మంగళ వారం సందర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లోనే పీఏసీసీఎస్ ద్వారా రైతులకు రుణాలు, అవసరమైన క్రిమిసంహారక మందులు, ఎరువులను అందించడంతో పాటు సామాన్య ప్రజలకు చేరువయ్యే విధంగా నాణ్యమైన సరుకులను తక్కువ ధరకు అందించేందుకు సూపర్ మార్కె ట్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అయిజ పీఏ సీసీఎస్ ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటు, గోదాముల నిర్మా ణాలు చేపట్టాల్సి ఉందన్నారు. ప్రజలకు 300రకాల సేవ లను అందించేందుకు కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ (సీఎ స్‌సీ) అయిజ పీఏసీసీఎస్‌కు మంజూరైందన్నారు. కార్యక్ర మంలో అధికారులు మహేశ్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఏవో నారాయణరావు, సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ మార్కెట్‌నుస ందర్శిస్తున్న డీసీవో ప్రసాదరావు

రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

మదనాపురం, ఫిబ్రవరి 27 : రైలుకింద పడి గుర్తుతెలి యని వ్యక్తి మృతిచెందిన ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాము కృష్ణ కథనం ప్రకారం హైదరాబాద్ నుంచి గుంతకల్ వెళ్లే ప్యాసింజర్ రైలు మదనాపురం స్టేషన్‌కు వస్తున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి పట్టాలపై పడుకోవడంతో తల, మొండెం వేరయ్యాయని తెలిపారు. మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలిస్తామని, మృతుడికి సంబంధించిన వ్యక్తులు మదనాపురం రైల్వే స్టేషన్‌లో కానీ, గద్వాల స్టేషన్‌లో కానీ సంప్రదించాలని పోలీసులు సూచించారు.

పెండింగ్ వేతనాల కోసం సమ్మె

అమరచింత, ఫిబ్రవరి 27: మున్సిపల్ సిబ్బందికి ఆరు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సి పల్ కార్మికులు తాసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేప ట్టారు. కార్యక్రమంలో రమేశ్, వెంకటేశ్, ఆజయ్, మున్సి పల్ వర్కర్స్ యూనియన్ ఉన్నారు.

టెంకాయలు కొడుతున్న ఎంపీపీ గుంత మౌనిక

ఆలకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని తిరుమల వెంకన్నకు విన్నపం

కొత్తకోట, ఫిబ్రవరి 27 : మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని తిరుమల వేంకటేశ్వరస్వామిని మంగళవారం ఎంపీపీ గుంత మౌనిక వేడుకున్నారు. తిరుమల ఆలయం ఎదుట దివ్య జ్యోతి ప్రజ్వల స్తూపం వద్ద 51 దీపాలు, అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రదక్షిణలు చేసి 51 టెంకాయలు కొట్టారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేశ్, గుంత శ్రీనివాసులు ఉన్నారు.

భూలక్ష్మీ చెన్నకేశవస్వామికి అవభృతస్నానం

- అశ్వవాహనంపై ఊరేగిన స్వామి
- ముగిసిన బ్రహ్మోత్సవాలు

గద్వాలటౌన్, ఫిబ్రవరి 27 : గద్వాల కోటలో వెలిసిన భూలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ముగిసాయి. ఈనెల 21నుంచి 27వ తేదీ వరకు మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు 1008 సుభుధేంద్ర తీర్థ శ్రీ పాదుల ఆధ్వర్యంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు స్వామివారికి నిత్యపూజలతోపాటు అవభృతస్నానం, చక్రస్నానం తదితర పూజా కార్యక్రమా లను అర్చకులు వెంకటేశ్వరరావు, నరహరి జోషి, ధనుంజ యాచారి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం ఉత్స వమూర్తులను కోటలోని ఆలయం నుంచి పెద్ద అగ్రహారం లోని అహోబిలమఠం లక్ష్మీనృసింహస్వామి ఆలయం వరకు అశ్వవాహనంపై ఊరేగించారు. రాత్రి నాగవల్లి, దేవతా విసర్జన, సర్వసమర్పణోత్సవంతో ఉత్సవాలకు ముగింపు పలికారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో సామూహిక సత్యనారాయణప్రతాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, కౌన్సిలర్లు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మఠం నిర్వాహకులు, అర్చకులు పాల్గొన్నారు

స్వామివారికిఅవ భృతస్నానం చేయిస్తున్నఅర్చకులు

అయిజ ఎంపీపీ ఎన్నికకు సర్వం సిద్ధం

అయిజ, ఫిబ్రవరి 27: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అయిజ మండల పరిషత్ అధ్యక్షుడి ఎన్నిక బుధవారం ఉదయం 11గంటలకు నిర్వహించేందుకు అధికారులు సిద్ధం చేసినట్లు ఎంపీడీవో వెంకటయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ గెజిటెడ్ అధికారి ప్రసాదరావు సమక్షంలో మండలంలోని ఎంపీటీసీలతో సమావేశమై, ఎంపీపీని ఎమన్నుకోను న్నట్లు పేర్కొన్నారు. ఎంపీపీ అధ్యక్ష ఎన్నికకు హాజరు కావాలని మండలంలోని ఎంపీటీసీలందరికీ నోటీ సులు జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికలు పూర్తికాగానే ఎంపీపీని అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు.

డీసీఆర్‌బీ డీఎస్పీగా కృష్ణ కిశోర్

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఎస్పీ కృష్ణ కిశోర్

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 27 : వనపర్తి జిల్లా క్రైం రికార్డ్స్ బ్యూరో డీఎస్పీగా కృష్ణ కిశోర్ బాధ్యతలు చేప ట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట డీఎస్పీగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన వన పర్తి డీసీఆర్‌బీ డీఎస్పీగా వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ రక్షితా కృష్ణమూర్తిని మంగళవారం మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఓపెన్ స్లాట్ల నిర్వహణ ఓనర్లదే..

ఆత్మకూరు, ఫిబ్రవరి 27: మున్సిపాలిటీ పరిధిలోని ఓపెన్ స్లాట్లల్లో పిచ్చి మొక్కలు, కంప చెట్లు తొలగించే బాధ్యత యజమానులదేనని కమిషనర్ నాగరాజు మంగళవారం ప్రకటనలో స్పష్టంచేశారు. అదేవిధంగా రెండో వార్డులో పారిశుధ్య వారోత్సవాలు నిర్వహిం చారు. చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజ యభాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై వార్డులో ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై వివరిం చారు. కార్యక్రమంలో కమిషనర్ నాగరాజు, కౌన్సి లర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

పెద్దమందడి, ఫిబ్రవరి 27: మండలంలోని మోజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం హోంగా ర్డు కృష్ణసాగర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశా లపై అవగాహన కల్పించారు. ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి ఆదేశాల మేరకు మానవ అక్రమ రవాణా, షీటీమ్, బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహాలు, సెల్‌ఫోన్ ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా భరోసా సెంటర్ సభ్యులు నాగలక్ష్మి మాట్లాడుతూ లైంగిక వేధింపులకు గురైన బాల బాలికలను ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి అన్ని రకాల సేవలు అందిస్తామని, భరోసా సెంటర్ ద్వారా కౌన్సెలింగ్ సెంటర్, మెడికల్ సపోర్ట్ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఈశ్వర్, ఉపాధ్యా యులు కృష్ణయ్య, వెంకటస్వామి, భగవంతు, రాజేం ద్రబాబు, జయసింహారెడ్డి, శశికళ, కృష్ణవేణి, భరోసా కేంద్రం ఏఎన్ఎం రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

సిలిండర్ గ్యాస్ లీకై అగ్నిప్రమాదం

గట్టు, ఫిబ్రవరి 27 : సిలిండర్ రెగ్యులేటర్ వద్ద గ్యాస్ లీకై అగ్నిప్రమాదం చేసుకున్న ఘటన మండలం లోని తప్పెట్లమొర్సులో మంగళవారం చోటుచేసు కుంది. స్థానికుల కథనం ప్రకారం..ఎర్ర తలారి బజారి ఇంట్లో వంట చేస్తుండగా అకస్మాత్తుగా రెగ్యులేటర్ వద్ద గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. వెంటనే తేరుకున్న కుటుంబసభ్యులు, స్థానికులు సమీపం నుంచి నీటికి తెచ్చి మంటలను ఆర్పివేశారు. అయితే ఈ ఘటనలో ఇద్దరు మహిళలకు స్వల్ప గాయాలు కాగా.. చేనేత మగ్గం, నిత్యావసర వస్తువులు కాలిపోయాయి.

ఎడ్లబండిపైఊరే గినతి క